**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ), కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.**

**ప్రచురణార్థము**
**తేదీ: 27.06.2025**

**"గ్రీవెన్స్ డే"లో అర్జీలు స్వీకరించిన గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్ మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. పారిశుధ్య కార్మికుల వేతనాల పెంపు, రిటర్నబుల్ ప్లాట్లు, వీధిపోటు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో ఏపీ సిఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్ మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ గారికి అందజేశారు. రైతులు, పారిశుధ్య కార్మికులు అందజేసిన అర్జీలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని నోడల్ అధికారి గారు అర్జీదారులకు తెలియజేశారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని నోడల్ అధికారి గారు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో 27 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 17

2. ప్లానింగ్ విభాగం = 4

3. ఇన్‌ఫ్రా-1 = 3

4. సామాజిక సంక్షేమం = 3

గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి. శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, ఏ.జి.చిన్ని కృష్ణ, కె.స్వర్ణమేరీ, జి. రవీందర్, జి. భీమారావు, సిఆర్డిఏ సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, సామాజిక సంక్షేమ విభాగ DCDO బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డిఏ.**